# 24గంటల్లో 569 పాజిటివ్ కేసులు



2లో..


# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ | ఆదివారం | 08-08-2021 | సంపుటి : 17 | సంచిక : 107 | పేజీలు : 08 | రూ॥ 5.00


## వాణి గట్టిగా వినిపించాలి



**హైదరాబాద్,నేటిధాత్రి:** నీటి పారుదలశాఖపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్‌లో సమీక్ష నిర్వహించారు. గెజిట్ నోటిఫికేషన్ సంబంధిత అంశాలపై సమావేశంలో చర్చించారు. కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై అధికారులతో సీఎం సమాలోచనలు చేశారు. నిన్న కూడా సమీక్ష నిర్వహించిన కేసీఆర్... రాష్ట్ర సాగునీటి హక్కులు, వ్యవసాయం, రైతుల దీర్ఘకాలిక ప్రయోజనాలకోసం వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, అందుకు యంత్రాంగం పట్టుదలతో కృషి చేయాలని ఉద్ఘాటించారు. రాష్ట్రానికి హక్కుగా కేటాయించిన న్యాయమైన నీటి వాటాలకు సంబంధించి బచావత్, బ్రిజేష్

2లో..

# ప్రణాళిక లేని ప్రతిపక్షాలు!

- ప్రతిపక్షాలంటే ప్రశ్నించడమొక్కటేనా...
- మీరేం చేస్తారో చెప్పాల్సిన అవసరం లేదా?
- ఎన్నికల ముందు మ్యేనిఫెస్టో తప్ప మరేం లేదా!
- అధికార యావ తప్ప మరే సోయి లేదా?
- మేమంటే..మేమనుకుంటే సరిపోతుందా..?
- దిక్కులేక ప్రజలకు ఓట్లేస్తే గద్దెనెక్కుతారా?
- జాడ్యం వీడి...జనాలకేం కావాలో అది చేయండి
- జనాభిప్రాయమే మా పాలనలో వుంటుందని చెప్పండి
- నమ్మకం అన్నది ఒక్కరోజులో రాదు, అధికారం మాదే అంటే జనం ఓట్లేయరు!








కట్టా రాఘవేంద్రరావు
చీఫ్ ఎడిటర్ (విశ్లేషణ కర్త)
8297779999,9908658888


**హైదరాబాద్,నేటిధాత్రి:** లాయర్‌కు వాదించే పటిమ వుండాలి. డాక్టర్‌కు వైద్యం చేసే ఓర్పు, నేర్పు కావాలి. వైద్య విద్య చదివుండాలి. మరి నాయకుడికేం తెలియాలి? ముందు తనేంటో తాను తెలుసుకోవాలి. తనకేం కావాలో స్పష్టత వుండాలి? అంతే గాని గాలికి నాయకుడినయ్యా! పదవేందో బాగుందని వేళాడుతా? అంటే సరిపోదు. అలాగే పార్టీ అంటే నిజంగానే పాన్‌డబ్బా కాదు. ప్రజా సేవచేయాలి. నిత్యం ఆ పార్టీ నాయకులు ప్రజల్లో వుండాలి. ప్రజలకు ఏం కావాలో తెలిసుండాలి. ప్రజలకు నిరంతర సేవ చేస్తామని నమ్మకం కల్గించాలి. అంతే గాని ప్రజలు గెలిపించలేదు. ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. మేం ప్రశ్నించడం మాత్రమే చేస్తాం. అంటే జనం కూడ మెచ్చరు. అందుకే తెలంగాణ రాష్ట్ర సమితి అనే పెద్ద గీత పక్కన కనీసం చిన్న గీతలా కూడా ప్రతిపక్షాలను ప్రజలు చూడడం లేదు. ఇంత కన్నా ఆపార్టీల వైఫల్యం ఏముంటుంది. జనానికి విసుగొస్తే, ప్రతిపక్షాలు అధికారంలోకి రాము అనుకుంటే పొరపాటు. అధికారంలోకి రావడానికి కష్టపడాలి. జనంలో వుండాలి. జనానికి సేవ చేయాలి. జనావసరాల కోసం పోరాటం చేయాలి. సమ సమాజ స్థాపన ధ్యేయంగా సాగాలి. అంతే గాని తెల్లారి లేస్తే మేమే ప్రత్నామ్నాయం అనుకుంటూ పొద్దు పుచ్చుకుంటూ పోతుంటే కుర్చీలో వున్నవాళ్లు ఎప్పుడూ అలాగే వుంటారు. కిందనుంచి అరిచేవాళ్లు అక్కడే వుంటారు.

**మీరెందుకు దళిత సిఎం నినాదం ఎత్తుకోరు..?**

అదేంటో ఎక్కడైనా ఆ ప్రభుత్వం చేయంది మేం చేస్తామని చెప్పడం ప్రజాస్వామ్యంలో రాజకీయ

2లో..

## నేతన్నలకు అన్ని వర్గాల్లో చేయూత

**హైదరాబాద్ ,నేటిధాత్రి:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులు, పద్మశాలీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ చేనేత ప్రత్యేక కళ భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా నిలుస్తున్నదన్నారు. తెలంగాణ స్వరాష్ట్రంలో చేనేత రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నదన్నారు. మారిన సాంకేతిక యుగంలో పవర్ లూమ్‌లు నడుపుతూ వాటిలో పనిచేస్తున్న నేతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడు తున్నదన్నారు. ప్రభుత్వ దార్శని కతతో, మంత్రి కేటీఆర్ కార్యద క్షతతో, గత పాలనలో కునారిల్లిన రాష్ట్ర చేనేత రంగాన్ని అనతి కాలం లోనే పునరుజ్జీవింప చేసుకు న్నామన్నారు. చేనేత ఉత్పత్తుల ప్రాధాన్యతను గుర్తించి, ఆదరించి ప్రోత్సహించే కార్యక్రమా లను ప్రభుత్వం చేపట్టిందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభు త్వం చేస్తున్న కృషి,





- చేనేత కళాకారులకు సత్కారాలు
- ఉమ్మడి పాలనలో కూనరిల్లిన నేత రంగం
- ప్రత్యేక రాష్ట్రంలో అనతికాలంలోనే పునరుజ్జీవం
- నేతన్నల సంక్షేమం కొరకు అనేక పథకాలు
- చేనేత, పద్మశాలీలకు రాజకీయ ప్రాధాన్యత
- జాతీయ చేనేత దినోత్సవం సంధర్భంగా సీఎం కేసిఆర్

వారిని ఆత్మహత్యలనుంచి దూరం చేసి వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపుతున్నదని సీఎం కేసీఆర్ తెలిపారు. బతుకమ్మ చీరలు తదితర కార్యక్రమాలతో వారికి

2లో..

## బీజేపీ నేతపై మంత్రి గంగుల ఫిర్యాదు

**కరీంనగర్,నేటిధాత్రి:** పరువుకు భంగం కలిగించేలా స్టేట్ మెంట్స్ ఇచ్చారని బీజేపీ నేత, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డిపై మంత్రి గంగుల కమలాకర్ ఫిర్యాదు చేశారు. మంత్రి ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రానైట్ వ్యాపారంలో గంగుల కమలాకర్ పన్నులు ఎగవేశారని బేతి మహేందర్ రెడ్డి మాట్లాడారు. సోషల్ మీడియా, పత్రికల్లో స్టేట్ మెంట్స్ ఇచ్చారని, చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో మంత్రి గంగుల కమలాకర్ కోరారు.



## పథకాలేవైనా పేదలకే ప్రాధాన్యం




**న్యూఢిల్లీ,నేటిధాత్రి:** భారత ప్రభుత్వం కరోనా సంక్షోభాన్ని ఎదుర్కునే వ్యూహంలో భాగంగా అన్ని పథకాల్లో పేదలకే ప్రాధాన్యం ఇస్తున్నదని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. ఇవాళ మధ్యప్రదేశ్‌లో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకం లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోదీ ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకం అయినా, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ రోజ్‌గార్ యోజన పథకం అయినా మొదటి రోజు నుంచి తాము పేదల ఆహారం, ఉపాధి గురించే ఆలోచిస్తున్నామని చెప్పారు. దేశంలో 80 కోట్ల మందికిపైగా జనాభా ఉచితంగా రేషన్ పొందుతున్నారని ప్రధాని తెలిపారు. కేవలం బియ్యం, గోధుమలు, పప్పులు మాత్రమే కాదని.. దాదాపు 8 కోట్లకుపైగా మందికి లాక్‌డౌన్ సందర్భంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని చెప్పారు. అదేవిధంగా 20 కోట్ల మందికిపైగా మహిళల జన్‌ధన్ ఖాతాల్లో 30,000 కోట్ల రూపాయలను జమచేశామన్నారు.

- అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి బీదల ఆహారం, ఉపాధి గురించే మా ఆలోచన
- దేశంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్
- లాక్‌డౌన్‌లో 8 కోట్లమందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు
- పీఎంజికేవై లబ్ధిదారులతో ప్రధాని విడియో కాన్ఫరెన్స్

అదేవిధంగా ఇటీవల మధ్యప్రదేశ్‌లో కురిసిన వర్షాలు, వరదలపై

2లో..

## పాదయాత్రతో పెనుమార్పులు



**హైదరాబాద్,నేటిధాత్రి:** సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. పాదయాత్ర ద్వారా ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. తెరాస ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో మునిగిపోయిందని, ప్రాజెక్టులు, కమిషన్లకే పరిమితమైందన్నారు. బర్కత్ పురాలోని హైదరాబాద్ సెంట్రల్ ఆఫీసులో పాదయాత్ర ప్రిపరేటరి సమావేశం జరిగింది. పాదయాత్రలో నడిచేందుకు వేల మంది కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని, కాని ప్రతి జిల్లా నుంచి 20 మందికి మాత్రమే అవకాశం

## 'మా'లో మంటలు రేపిన హేమ

**హైదరాబాద్,నేటిధాత్రి:** మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) అధ్యక్షుడు నరేశ్‌పై నటి హేమ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఏడాది జరగనున్న 'మా' ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం రేసులోకి దిగుతున్న హేమ తాజాగా ఎలక్షన్స్ గురించి స్పందించారు. ఈ ఏడాది 'మా' అధ్యక్ష ఎన్నికలు వాయిదా పడేలా కొంతమంది చూస్తున్నారని.. లేదా ఎన్నికలు లేకుండా నరేశ్‌నే అధ్యక్షుడిగా కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె వ్యాఖ్యలు చేశారు. అసోసియేషన్ నిధులను నరేశ్ విచ్చలవిడిగా ఖర్చుపెట్టారని విమర్శించారు. అధ్యక్ష పీఠం నుంచి దిగకుండా ఉండేందుకు నరేశ్ ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఉదయం 200 మంది అసోసియేషన్ సభ్యులకు హేమ లేఖలు రాశారు. ఏది ఏమైనా ఈ ఏడాది 'మా' అధ్యక్ష ఎన్నికలు జరిగేలా చూడాలంటూ వారందరి నుంచి ఆమె సంతకాలు సేకరించారు. ఈ మేరకు సభ్యులతో హేమ మాట్లాడిన వాయిస్ రికార్డ్ బయపడింది. ఎన్నికల కోసం పట్టుపట్టాలని సభ్యులంతా సంతకాలు చేయాలని కోరుతున్నట్లు ఆడియో రికార్డు లో హేమ స్పష్టం చేశారు. హేమ వాయిస్ రికార్డు బయటకు రావడంపై మా అసోసియేషన్ ఎన్నికలపై కొద్దిరోజుల నుంచి స్తబ్దుగా ఉన్న వాతావరణం మరోసారి వేడెక్కింది. ఇటీవలే మా ఎన్నికల వివాదంపై సమావేశమైన క్రమశిక్షణ కమిటీ సెప్టెంబర్ 12న మా ఎన్నికలు జరపాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ క్రమంలో హేమ వాయిస్ రికార్డు బయటికి రావడం



- 'మా' అధ్యక్షుడు నరేష్‌పై సంచలన ఆరోపణలు
- అధ్యక్షుడిగా కొనసాగే ప్రయత్నాలు చేస్తున్నారని వ్యాఖ్యలు
- అసోసియేషన్ నిధులు విచ్చలవిడిగా ఖర్చు చేశారని విమర్శ
- ఎన్నికలు జరిగేందుకు సంతకాల సేకరిస్తున్న హేమ
- హేమ ఆడియో లీక్‌తో సినీవర్గాల్లో చర్చ

అసోసియేషన్ లో దుమారం చెలరేగింది. ఏకంగా ప్రస్తుత అధ్యక్షుడు నరేశ్‌పై ఆరోపణలు చేయడం ఈ వివాదానికి మరింజ ఆజ్యం పోసినట్టైంది. 'మా' అధ్యక్ష ఎన్నికలపై రెండు తెలుగు రాష్ట్రాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

2లో..

## నెరవేరిన వందేళ్ల బంగారు కళ

**డెస్క్ ,నేటిధాత్రి:** భారత యువ ఆటగాడు నీరజ్ చోప్రా సరికొత్త చరిత్ర సృష్టించాడు. అఖండ భారతావనిని ఆనందంలో ముంచెత్తాడు. ఒకటి.. రెండు.. మూడో కాదు ఏకంగా వందేళ్ల కలను నిజం చేశాడు. అథ్లెటిక్స్‌లో శతాబ్దం తర్వాత తొలి పతకం అందించా డు. జావెలిన్ త్రోలో స్వర్ణ పతకం ముద్దాడాడు. స్వతంత్ర భారతదే శంలో.. వ్యక్తిగత క్రీడల్లో అభినవ్ బింద్రా తర్వాత పసిడి పతకం అం దుకున్న వీరుడిగా నిలిచాడు. అందరూ ఊహిస్తున్నట్టుగానే నీరజ్ చోప్రా అద్భుతం చేశాడు. ఈటెను విసరడంలో తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించాడు. మహామహులు.. అనుభవజ్ఞులు.. పతకాలకు ఫే వరెట్లను వెనక్కి నెట్టాడు. భారత కీర్తిపతాకను అత్యున్నత శిఖరాలలో రెపరెపలాడించేలా చేశాడు. అందరికన్నా మెరుగ్గా ఆడుతూ.. ఈటె ను 87.58 మీటర్లు విసిరి





- అథ్లెటిక్స్ చరిత్రలో శతాబ్దం తర్వాత తొలి స్వర్ణం
- జావెలిన్ త్రోలో 87.58 విసిరి కొత్త చరిత్ర
- నీరజ్ చోప్రాపై ప్రముఖుల ప్రశంసలు

నయా చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖించాడు.

**వందేళ్లకు అథ్లెటిక్స్‌లో భారత్‌కు పతకం**

మొదటి అవకాశంలోనే నీరజ్ 87.03 మీటర్లు విసిరి ఆశ్చర్యపరిచాడు. ఆ తర్వాత తన రికార్డును మరింత మెరుగు పర్చుకున్నాడు. ఈ సారి ఈటెను 87.58 మీటర్లు విసిరి పతక పోటీలో ముందుకెళ్లాడు. మూడోసారి మాత్రం 76.79కి పరిమితం అయ్యాడు. ఆ తర్వాత రెండు ఫౌల్స్ పడ్డాయి. ఆరో రౌండ్‌లో 84.24 మీటర్లు విసిరాడు. దీంతో పోటీలో పాల్గొన్న అథ్లెట్లలో అత్యధిక మీటర్లు

2లో..

## తెలంగాణ నేతన్నలకు దేశంలో ప్రత్యేకమైన గుర్తింపు

చేనేత దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా చేనేత కళాకారులచే మంత్రి కేటీఆర్ ప్రతిజ్ఞ చేయించారు. 'భారతీయ చేనేత వస్త్రాలు.. కళానైపుణ్యానికి సాంస్కృతిక వారసత్వ సంపదకు ప్రతీకలు. మన ఈ వారసత్వ సంపదను ప్రోత్సహి స్తానని, కాపాడుతానని, ఆదరి స్తానని రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు నేను చేనేత వస్త్రాలను ధరిస్తానని, అలానే నా కుటుంబ సభ్యులు, బంధుమి త్రులు ధరించేటట్లు కృషి చేస్తా నని జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నాను'



- కార్మికులకు చేయూతనిస్తున్న ప్రభుత్వం
- లక్ష్మణ్ బాపుజీ అవార్డులతో గౌరవం , సత్కారం
- ప్రజలకు చేరువ చేసేందుకు ఎగ్జిబిషన్ల ఏర్పాటు
- జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,నేటిధాత్రి:** సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి సంవత్సరం జాతీయ చేనేత దినోత్సవాన్ని తెలంగాణలో

2లో..

## ప్రాణాలు పోయినా పట్టించుకోరా..?



2లో..

- దళితులు మరణిస్తే ఇంత నిర్లక్ష్యమా
- సోమవారం లోగా పరిహారం చెల్లించకపోతే జాతీయస్థాయిలో ఫిర్యాధు చేస్తాం
- నిబందలకు విరుద్ధంగా మ్యాన్‌హోల్‌లో దింపారు
- శివ , అంతయ్య కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం చేసిన పీసీసీ చీఫ్ రేవంత్

# ఆమరణ నిరాహార దీక్ష

## అనుమతులు లేవని స్టేషన్‌కు తరలించిన పోలీసులు

**శాయంపేట,నేటిధాత్రి:** శాయంపేట మండలాన్ని పరకాల రెవెన్యూ డివిజన్లు కొనసాగిస్తూ, హనుమకొండ జిల్లాలో కలపాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో గత 20 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న నాయకులు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, వరంగల్ రూరల్ జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి రెండు రోజుల్లో స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరినప్పటికీ గండ్ర దంపతుల నుండి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో శనివారం అమరణ నిరాహార దీక్ష చేపట్టారు. శాయంపేట మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో అఖిలపక్షం నాయకులు దూదిపాల బుచ్చిరెడ్డి, మారేపల్లి క్రాంతికుమార్, అంకేష్వరాపు ఐలయ్య, మొగ్గం సుమన్, మారపెల్లి సుధాకర్, వైనాల కుమారస్వామి, తట్ల రమేష్ అమరణ నిరాహార దీక్షను చేపట్టగా సీనియర్ సీనియర్ జర్నలిస్ట్ గుంటి విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతల భాస్కర్ పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాయంపేట మండలం పరకాల రెవెన్యూ డివిజన్ లో కొనసాగించే వరకు దీక్షను కొనసాగిస్తామని, గండ్ర దంపతులు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని అఖిలపక్ష నాయకులు అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, వరంగల్ రూరల్ జెడ్పి చైర్ పర్సన్ స్పష్టమైన హామీ ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, వట్టి మాటలతోనే పబ్బం గడుపుతున్నారని అన్నారు. శాయంపేట మండలం అభివృద్ధికి ప్రజల యొక్క అభీష్టం మేరకు సరియైన నిర్ణయం తీసుకొని శాయంపేట మండలం పరకాల రెవెన్యూ డివిజన్ లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేవని స్టేషన్‌కు తరలించిన పోలీసులు వరంగల్ వద్దు పరకాల ముద్దు అంటూ అఖిలపక్షం



నాయకులు హక్కుల సాధనకు అమరణ నిరాహార దీక్షను చేపట్టగా శాయంపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ప్రొహిబిషన్ ఎస్ఐ సుమలత నేతృత్వంలో పోలీసులు దీక్షా శిబిరాన్ని సందర్శించి, ప్రయత్నం చేసి అనుమతులు లేవని దీక్షను భగ్నం చేసి అఖిలపక్షం నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రాణం పోయినా వెనకడుగు వేసేది లేదని స్పష్టమైన హామీ ఇచ్చే వరకు స్టేషన్ లో దీక్ష కొనసాగిస్తామాని అఖిలపక్ష నాయకులు అన్నారు.

# ఇంటింటికి మొక్కల పంపిణీ

## కౌన్సిలర్ కొమిరెల్లి అనితా సుధాకర్ రెడ్డి



**నాగారం,(మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ),నేటిధాత్రి:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 9వవార్డులో వివిధ కాలనీలలో స్థానిక కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ కార్యక్రమం ప్రారంభించినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు పరిధిలోని అన్ని కాలనీలలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మా కముగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో ఎవరి ఇంటిముందు నాటిన మొక్కలను వారే సంరక్షణ బాధ్యత తీసుకొని కనీసం మనిషికి ఒక మొక్కనైనా నాటాలి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వార్డు స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ల, రీసోర్స్ పర్సన్ రజిత, సానిటరీ జవాన్ అరవింద్ (బాబు )కాలనీ వాసులు నర్సింహా, కిషన్ నాయక్, విజయ్ శేఖర్, వరలక్ష్మి, లక్ష్మి నారాయణ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలి

## అక్కల్ చెడలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ




**చెన్నారావుపేట,నేటిధాత్రి:** మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీని నిర్వహించారు. శనివారం గ్రామంలో అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు ముర్రుపాల ప్రత్యేకతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పుట్టిన బిడ్డకు తప్పకుండా ముర్రుపాలు తాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నూనె కవిత, కూనమల్ల స్వరూప, అంగనవాడి ఆయా పెండ్యాల జ్యోతి, ఏఎన్ఎం మంజుల, ఆశా కార్యకర్తలు భద్రమ్మ, చీనమ్మ, గర్భిణీలు శ్రావణి, అనూష, త్రిష, స్వప్న, రవళి,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టి వాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**కాటారం,నేటిధాత్రి:** మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో గల ఎస్సీ, ఎస్టీ వాడలో మౌలిక వసతులు కల్పించడానికి అధికారులు, ప్రజాప్రతి నిధులు ప్రణాళికలు తయారు చేసి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.మండల యం.పి.టి.సి, గ్రామ



పంచాయతీ సర్పంచులతో అవగాహన కల్పించటం కొరకు మండల పరిషత్ అధ్యక్షులు పి. సమ్మయ్య అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. అడిషనల్ కలెక్టర్ రీజ్వాన్ భాషా షేక్ హాజరై మాట్లాడుతూ %శ్రీ%ప్రతి గ్రామ పంచాయతీలలో దళిత,ఎస్టీ వాడల నందు సమస్యలను గుర్తించి ఎంత ఖర్చు అవుతుందో ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. యం.పి.టి. సి లు, గ్రామ సర్పంచులు అధికారులకు సహకరించాలని తెలిపినారు.ఎంపీపి సమ్మయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు అందరు పాల్గొనాలన్నారు.మండలంలో విద్యుత్ శాఖకు సంబంధించిన ఉద్యోగుల సంఖ్య చాలా తక్కువగా వున్నదని, ఇతర మండలాల నుండి డిప్యూటేన్ పై ఉద్యోగులను కేటాయించాలని అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినా రు. కార్యక్రమములో ప్రత్యేక అధికారి అక్బర్ అలీ, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, యం.పి.టి.సి లు తోట జనార్ధన్, మహేశ్వరి, రాజమణి, ఎం. రవీందర్ రావు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# సేవ్ ఇండియా కార్యక్రమాన్ని జయప్రదం చేయండ

**భూపాలపల్లి,నేటిధాత్రి:** 1942 ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 2021 ఆగస్టు 9న సేవ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రాల్లో జరిగే ఆందోళన పోరాటంలో కార్మికులు ఉద్యోగులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటీయు కార్యదర్శులు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు.



# మధుమేహ వ్యాధి నిర్ధారణ శిబిరం




**సుబేదారి (వరంగల్ అర్బన్ )నేటిధాత్రి:** గ్రేటర్ 6వ డివిజన్ లో లష్కర్ బజార్ కార్పొరేటర్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు ప్రారంభించారని లయన్స్ క్లబ్ కార్యదర్శి కె. నిర్మల తెలియజేశారు . 6వ డివిజన్ లోని ప్రజలకు మధుమేహ పరీక్షలు చేయుటకు కార్యాచరణ రూపొందించామని పరీక్షలు చేసి వ్యాధి ఉన్న వారిని గుర్తించి హాస్పిటల్స్ కు తరలిస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ కె .సుభాష్ తెలియజేశారు. సమావేశంలో కార్పొరేటర్ చెన్నం మధు మాట్లాడుతూ ఈ శిబిరాన్ని కొన్ని రోజులు వరుసగా నిర్వహించాలని డివిజన్ పరిధిలో మధుమేహ రోగులకు గుర్తించాలన్నారు . ఈ కోవిడ్ సమయంలో ఈ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషకరమని అధ్యక్ష కార్యదర్శులను అభినందించారు .అనంతరం తల్లిపాల వారోత్సవాలను లయన్స్ క్లబ్ కార్యదర్శి కే. నిర్మల అంగన్వాడి సెంటర్ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గర్భిణీ స్త్రీలకు చీరలు పండ్లు పంపిణీ చేసి తల్లి ముర్రుపాల ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడి టీచర్ హేమలత ,జోగు రమాదేవి, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

# పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ

**చెన్నారావుపేట,నేటిధాత్రి:** నట్టల నివారణ మందులు సద్వినియోగం చేసుకోవాలని చెన్నారావుపేట పశువైద్యాధికారి మాంజీలాల్ అన్నారు. శనివారం మండలంలోని అమృతండా గ్రామంలో గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ శాంతి, బోడ వెంకన్న నాయక్, రాములు, సొన, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్‌తోనే దళితుల అభ్యున్నతి

**మిర్యాలగూడ,నేటిధాత్రి:** దళితుల అభ్యున్నతి టీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉద్ఘాటించారు. నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ నియోజకవర్గంలో రైతు వేదిక భవనాల ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి పనులకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెం వై జంక్షన్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో తెలంగాణ దళిత బంధు పథకం అమలు చేస్తున్నందుకు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావుతో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాలాభిషేకం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడారు. టీఆర్ఎస్‌తోనే దళితుల అభివృద్ధి సాధ్యమని అన్నారు. దళితుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. గతంలో ఇచ్చిన హమీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని, ఈ క్రమంలోనే తెలంగాణ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతీ నియోజకవర్గంలో 100 మంది నిరుపేద దళితులను ఎంపిక చేసి ఒక్కో




- దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ‘దళిత బంధు’ : మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాల్లో మధ్యవర్తులు, ఇతర ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండా నేరుగా రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని నేరుగా జమచేస్తున్నారని పేర్కొన్నారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతావనిలో దళిత వాడలు ఇంకా అలాగే ఉన్నాయని, అయితే వారి జీవితాల్లో పెద్దగా మార్పు రాలేదన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని చెప్పారు. డా. బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు కృషి చేస్తున్నారని తెలిపారు. నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకే రూ. 10 లక్షల జమా అవుతుండటంతో దళిత కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు ఇస్లావత్ రాంచందర్ నాయక్, స్కై లాబ్ నాయక్, పట్టణ కౌన్సిలర్లు, దళిత సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**హసన్ పర్తి,నేటిధాత్రి:** ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు హసన్ పర్తి మండలం నాగరం గ్రామంలో అను ఫోటో స్టూడియో నడుపుకుంటు జీవితం సాగిస్తున్న క్రమంలో కల్లెపు రాజు కు బ్రెన్ ట్యూమర్ వ్యాధి వచ్చి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అప్పులు చేసి ప్రేవేట్ హాస్పటల్లో వైద్యం చెపించినా ఫలితం లేకపోవడంతో మంచానికి పరిమితం అయిన భర్తను చిన్న పాపలా



చూసుకుంటూ ఫోటో స్టూడియోను రాజు భార్య అమూల్య నడుపుతూ జీవితం కొనసాగించేది. రాజు పరిస్థితి విషమంగా ఉండటంతో అసోషియేషన్ అధ్యక్షుడు గాదె లింగమూర్తి సభ్యుల వద్ద 25.000 రూపాయలు జమ చేసి ఖర్చుల నిమిత్తం వారికుటుంభానికి అంద చేశారు. శనివారం ఉదయం పరిస్థితి విషమించడంతో రాజు మరణించాడు. విషయం తెలుసుకొన్న ప్రధాన కార్యదర్శిపి. దయాకర్ వారి కుటుంబం ను పరామర్శించి అసోసియేషన్ తరుపున రూ 30,000/- చెక్కు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వి. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బి. సూరిబాబు, కనుకుంట్ల సతీష్ , ఈశ్వరయ్య, డి. కుమార్, హాసన్ పర్తి మండల అధ్యక్షులు పి. సతీష్, ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# మండల ప్రజాపరిషత్ సమావేశం

**ఖానాపురం,నేటిధాత్రి:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షత లో సమావేశం జరిగినది. ఎంపీపీ ప్రకాష్ రావు మాట్లాడుతూ నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారు చేయుటకు అనగా ప్రధాన రహదారి పై స్వాగత తోరణం అంతర్గత రహదారులపై సిసి రోడ్ల నిర్మాణం ఓపెన్ జిమ్,కామ్యూనిటీ హాల్, చిల్డ్రనపార్క్ అట స్థలం పై,మరియు ప్రభుత్వం ఆదేశాల మేరకు గిరిజన ప్రాంతాలలో, మరియు దళితుల వడలకు రోడ్ సైడ్ కాలువలు, నీరు, విద్యుత్ ఇంకా చేపట్టావాల్సిన పనులపై



ప్రతిపదనలు తయారు చేయుట గూర్చి తెలిపనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుమనవని, అన్ని శాఖల అధికారులు మరియు సర్పంచ్లు , ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధులు కుటుంబాన్ని పరామర్శ

- ప్రభుత్వ చీఫ్ విప్
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్

**ఖానాపురం,నేటిధాత్రి:** మం డలం లోని అశోక్ నగర్ గ్రామంలో దంతాల విద్యాసాగర్ అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ దంప తులతో, వారి కుటుంబ సభ్యులను కలిసి , విద్యాసాగర్ ఫోటోకు పూల మాలలు వేసి నివాళ్లు అర్పిచారు. అనంతరం విద్యాసాగర్ తండ్రిగారైన స్వాతంత్ర సమర యోధుడు దంతాల బుచ్చయ్య ను కలిసి వారితో వారి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , వైస్ ఎంపీపీ రామ సహాయం ఉమా ,ఉపేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ కవిత రవి, గ్రామ పార్టీ కార్యదర్శి సంపత్, గ్రామ ముఖ్య నాయకులు యాదగిరి రావు, జినుకల సురేష్,నీలరాపు నరేందర్ మరియు, నాజీ తండా సర్పంచ్ బాలకిషన్, కోడితిమాటి తండా సర్పంచ్ సుమన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎలుకల మందు సేవించి విద్యార్థిని మృతి

**శాయంపేట,నేటిధాత్రి:** కుటుంబ పరిస్థితులు తల్లి అక్క లేని లోటుతో మనస్థాపం చెంది ఎలుకల మందు సేవించి చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి చెందిన సంఘటన మండలంలోని తహారాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంవరంగల్ రూరల్ జిల్లా శాయంపేట మండలం తహరాపూర్ గ్రామానికి చెందిన అల్లం రాజుకు ఇద్దరు కుమార్తెలు కాగా రాజు భార్య పెద్ద కూతురు వెంట లేక పోవడం, తొమ్మిదో తరగతి చదువుతున్న చిన్న కూతురు అల్లం ఇందిరా ప్రియదర్శిని 14 మనస్తాపం చెంది 26 జూలై 2021 రోజున ఇంట్లో వున్నా ఎలుకల మందు సేవించగా తండ్రి రాజు హాస్పిటల్ కుతరలించగా చికిత్స పొందుతూ 07 ఆగస్టు 2021 శనివారం ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అల్లం ఇందిరా ప్రియదర్శిని 14 మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు సుమలత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా అభంశుభం ఎరుగని చిన్నారి ప్రియదర్శని మృతి చెందడం తహరాపూర్‌జి గ్రామంలో శోకఛాయలు అలుముకున్నాయి. గ్రామస్థులు పెద్దసంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు.



# డిప్యూటీ మేయర్‌గా రిజ్వానా షమీమ్ మసూద్

**వరంగల్, నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ గా శ్రీమతి రిజ్వానా షమీమ్ మసూద్ శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, చల్లా ధర్మారెడ్డి, అర్బన్ కో ఆపరటివ్ చైర్మన్ ఈ, ప్రదీప్ రావు, ఖాజిపేట్ దర్గా పీఠాధిపతి ఖుస్రో పాషా, మశుక్ రబ్బానీ దర్గా పీఠాధిపతులునవిద్ బాబా, ఉబేద్ బాబా, షేర్ పుర దర్గా పీఠాధిపతి గౌస్ పాషా, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దిద్ది కుమారస్వామి, వర్తక వాణిజ్య సంఘం అధ్యక్షులు నమ శివాయ,కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు హాజరై డిప్యూటీ మేయర్ కు పులమొక్కలు అందించి, శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, అందులో బాగంగానే డిప్యూటీ మేయర్ గా ముస్లిం మైనార్టీకి చెందిన రిజ్వానా షమీమ్ కు అవకాశం కల్పించారని అన్నారు. ముఖ్యమంత్రికి వరంగల్ మీద ఎనలేని ప్రేమ ఉందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆలోచన మేరకు చారిత్రాత్మక నగరమైన ఓరుగల్లును అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలన్నారు. తన పదవి కాలంలో మంచిపేరు తెచ్చుకుని, వరంగల్ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరే విధంగా పని చేయాలని, ఇందుకోసం సంపూర్ణంగా సహకరిస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గొప్ప అవకాశాన్ని కల్పించారని, మహా నగర సమగ్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలని చెప్పారు. నగర ప్రజలకు కావలసిన మౌలిక సౌకర్యాల కల్పనే ధ్యేయంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ తన పదవి కాలంలో అంకిత భావంతో పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలనికోరారు. వరంగల్ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. రిజ్వానా షమీమ్ మసూద్ కు ఒక అన్నలా అండగా ఉంటానని, సంపూర్ణ సహకారం అందిస్తూ వరంగల్ అభివృద్ధికి ప్రణాళికతో ముందుకెలతామన్నారు.. వరంగల్ మహా నగర పాలక సంస్థ ఉప మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్



మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వరంగల్ నగర మొట్టమొదటి మైనారిటీ ముస్లిం మహిళకు డిప్యూటీ మేయర్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖామాత్యులు కెటి ఆర్ లకు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్,ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, చల్లా ధర్మారెడ్డి లకుహృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఉప మేయర్ గా తన గెలుపుకు సహకరించిన జిల్లాలోని ప్రజా ప్రతినిధులందరికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసి ఆర్, పురపాలక శాఖామాత్యులు కెటి ఆర్ ల ఆలోచన మేరకు వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి శక్తి వన్చనా లేకుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.


www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
నేటిధాత్రి
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

